https://teluguislam.net



# మరణసమయంలో విశ్వాసికి లభించే సత్కారాలు

## 13వ అంశం:

మరణ సమయంలో విశ్వాసిని ఈ క్రింద పేర్కొనబడిన పది రకాల సత్కారాలతో లేక వాటిలో కొన్నిటితో గౌరవించటం జరుగుతుంది.

1) దైవదూతలు ప్రాణం తీసేముందు అతనికి 'అస్సలాము అలైకుమ్' అని సలాం చేస్తారు.

2) విశ్వాసి ప్రాణం తీయడానికి వచ్చే దూతల మొహాలు సూర్యునిలా తేజోవంతంగా ఉంటాయి.

3) కారుణ్య దూతలు తమవెంట స్వర్గం నుంచి విశ్వాసి ఆత్మను చుట్టుకొని తీసుకెళ్ళటం కోసం తెల్లని వస్త్రం (కఫన్) తీసుకువస్తారు.

4) ఆత్మను సుగంధభరితం చేయటం కోసం దూతలు తమవెంట స్వర్గం నుంచి పరిమళం కూడా తీసుకొని వస్తారు.

5) విశ్వాసి ప్రాణం తీసేటప్పుడు దూతలు అతనికి దేవుని మన్నింపు, ఆయన ప్రసన్నతలు లభిస్తాయని శుభవార్తను అందజేస్తారు.

6) విశ్వాసి ఆత్మ దేహాన్ని వీడి బయటికి వచ్చినప్పుడు భూమి మీద ఉండే అత్యంత మంచి కస్తూరి లాంటి సువాసన గుభాళిస్తుంది.

7) విశ్వాసి ఆత్మకోసం భూమ్యాకాశాల మధ్య ఉండే దైవదూతలందరూ కారుణ్య ప్రార్థనలు చేస్తారు.

8) విశ్వాసి ఆత్మను పైకి తీసుకెళ్ళే దూతలు అకాశ ద్వారం వద్ద అతని గురించి పరిచయం చేయగానే అక్కడి భద్రతాదూతలు స్వాగతాలు పలుకుతూ ఆకాశద్వారం తెరుస్తారు.

9) ప్రతి అకాశంలోనూ దైవదూతలు విశ్వాసి ఆత్మకు వీడ్కోలు పలకటం కోసం మరో ఆకాశం వరకూ వస్తారు.

10) ఏడో ఆకాశానికి చేరుకున్న తర్వాత అల్లాహ్ ఆజ్ఞమేరకు ఆ ఆత్మ పేరు ఇల్లియ్యూన్‌ల జాబితాలో నమోదు చేయబడుతుంది. ఆ తర్వాత ఆత్మను తిరిగి సమాధిలోకి పంపించటం జరుగుతుంది.

## 14వ అంశం:

ప్రాణం తీసేముందు దూతలు విశ్వాసికి దేవునిసలాం చేరవేస్తారు.

https://teluguislam.net



﴿الَّذِيْنَ تَتَوَفّٰهُمُ الْمَلٰٓئِكَةُ طَيِّبِيْنَ يَقُوْلُوْنَ سَلٰمٌ عَلَيْكُمْ﴾ (32:16)

వారు పరిశుద్ధావస్థలో ఉన్నప్పుడు దైవదూతలు వారి ప్రాణాలు తీస్తూ "మీకు శాంతి కలుగుగాక!" అని అంటారు. ﴿تَحِيَّتُهُمْ يَوْمَ يَلْقَوْنَهٗ سَلٰمٌ﴾ (44:33)

వారు ఆయనను కలిసే రోజున వారికి శాంతి వచనాలతో స్వాగతం లభిస్తుంది.

## 15 అంశం:

విశ్వాసి ప్రాణం తీసేముందు దూతలు అతనికి దేవుని మన్నింపు, ఆయన ప్రసన్నతలు లభిస్తాయని శుభవార్తను అందజేస్తారు. దాంతో విశ్వాసికి త్వరగా దేవుణ్ణి కలవాలని విపరీతమైన కోరిక పుడుతుంది.

عَنْ عُبَادَةَ ابْنِ الصَّامِتِ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ (( مَنْ اَحَبَّ لِقَاءَ اللّٰهِ اَحَبَّ اللّٰهُ لِقَاءَهٗ وَمَنْ كَرِهَ لِقَاءَ اللّٰهِ كَرِهَ اللّٰهُ لِقَاءَهٗ )) قَالَتْ عَائِشَةُ رَضِيَ اللّٰهُ عَنْهَا اَوْ بَعْضُ اَزْوَاجِهٖ اِنَّا لَنَكْرَهُ الْمَوْتَ قَالَ (( لَيْسَ ذٰلِكَ وَلٰكِنَّ الْمُؤْمِنَ اِذَا حَضَرَهُ الْمَوْتُ بُشِّرَ بِرِضْوَانِ اللّٰهِ وَكَرَامَتِهٖ فَلَيْسَ شَيْءٌ اَحَبَّ اِلَيْهِ مِمَّا اَمَامَهٗ فَاَحَبَّ لِقَاءَ اللّٰهِ وَاَحَبَّ اللّٰهُ لِقَاءَهٗ وَاِنَّ الْكَافِرَ اِذَا حُضِرَ بُشِّرَ بِعَذَابِ اللّٰهِ وَعُقُوْبَتِهٖ فَلَيْسَ شَيْءٌ اَكْرَهَ اِلَيْهِ مِمَّا اَمَامَهٗ فَكَرِهَ لِقَاءَ اللّٰهِ وَكَرِهَ اللّٰهُ لِقَاءَهٗ )) رَوَاهُ الْبُخَارِيُّ

హజ్రత్ ఉబాదా బిన్ సామిత్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ఎవరయితే అల్లాహ్‌ను కలవాలని కోరుకుంటారో అల్లాహ్ కూడా వారిని కలవాలని కోరుకుంటాడు. మరెవరయితే అల్లాహ్‌ను కలుసుకోవటాన్ని అసహ్యించుకుంటారో అల్లాహ్ కూడా వారిని కలవటాన్ని అసహ్యించుకుంటాడు."

ఆ మాటకు ఆయిషానో లేక దైవప్రవక్త గారి మరో సతీమణో "చావునయితే మేము కూడా కోరుకోము కదా!" అని సందేహం వ్యక్తం చేశారు. అందుకు దైవప్రవక్త (సల్లం) ఇలా వివరించారు: దేవుణ్ణి కలుసుకోవటమంటే చావు కాదు. అసలు విషయం ఏమిటంటే విశ్వాసికి మరణం వచ్చినప్పుడు అతనికి దైవప్రసన్నత మరియు దైవ సత్కారాల శుభవార్త వినిపించబడుతుంది. ఆ సమయంలో విశ్వాసికి ముమ్ముందు లభించబోయే అనుగ్రహాల కంటే ప్రియమైన వస్తువు మరేదీ ఉండదు. అతను (వీలైనంత తొందరగా) అల్లాహ్‌ను కలుసుకోవాలనుకుంటాడు. అల్లాహ్ కూడా అతన్ని కలుసుకోవాలనుకుంటాడు. అదే అవిశ్వాసి అయితే మరణ సమయంలో అతనికి దైవ శిక్ష మరియు ఆయన 'శుభవార్త' వినిపించబడుతుంది. దాంతో ఆ సమయంలో అతనికి ముమ్ముందు ఎదురవబోయే

https://teluguislam.net



పరిస్థితుల కంటే అసహ్యకరమైనది మరేదీ ఉండదు. కనుక అతను అల్లాహ్‌ను కలుసుకోవటాన్ని అయిష్టపడతాడు. అల్లాహ్ కూడా అతన్ని కలవటానికి అయిష్టపడతాడు. (బుఖారీ)[1]

## 16వ అంశం:

విశ్వాసి ప్రాణం తీయడానికి సూర్యునిలాంటి తేజోవంతమైన మొహాలుగల దైవదూతలు వస్తారు.

## 17వ అంశం:

విశ్వాసి ప్రాణం తీసే దూతలు తమవెంట స్వర్గం నుంచి కఫన్ మరియు అత్తరు తీసుకొని వస్తారు.

## 18వ అంశం:

ప్రాణం తీసేముందు దూతలు విశ్వాసి ఆత్మతో " పవిత్రాత్మా! దేవుని మన్నింపు, ఆయన ప్రసన్నత వైపు పద" అని అంటారు.

## 19వ అంశం:

నీళ్లతిత్తి నుంచి నీరు తొందరగా బయటికి వచ్చినట్లు విశ్వాసి దేహం నుంచి ఆత్మ తొందరగా బయటికి వస్తుంది.

## 20వ అంశం:

విశ్వాసి ఆత్మనుంచి భూమి మీద ఉండే అత్యంత మంచి కస్తూరి సువాసన వస్తూ ఉంటుంది.

## 21వ అంశం:

విశ్వాసి ఆత్మను పైకి తీసుకువెళ్ళే దూతలు ప్రతి ఆకాశద్వారం వద్ద అతని గురించి పరిచయం చేయగానే అక్కడి భద్రతాదూతలు స్వాగతాలు చెబుతూ ఆకాశద్వారాలు తెరుస్తారు.

## 22వ అంశం:

ప్రతి ఆకాశంలోని దూతలు విశ్వాసి ఆత్మకు వీడ్కోలు పలకటం కోసం మరో ఆకాశం వరకు వెంట వస్తారు.

---

1) కితాబుర్రిఖాఖ్ బాబు మన్ అహబ్బ లిఖాఅల్లాహి అహబ్బల్లాహు లిఖాఅహూ.

## 23వ అంశం:

ఏడో ఆకాశానికి చేరుకున్న తర్వాత అల్లాహ్ ఆజ్ఞమేరకు ఆ ఆత్మ పేరు ఇల్లియ్యాన్‌ల జాబితాలో నమోదు చేయబడుతుంది. ఆ తర్వాత ఆత్మను తిరిగి సమాధిలోకి పంపించటం జరుగుతుంది.

عَنِ الْبَرَاءِ بْنِ عَازِبٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ خَرَجْنَا مَعَ رَسُوْلِ اللّٰهِ ﷺ فِيْ جَنَازَةِ رَجُلٍ مِنَ الْاَنْصَارِ فَانْتَهَيْنَا اِلَى الْقَبْرِ وَلَمَّا يُلْحَدْ بَعْدُ فَجَلَسَ رَسُوْلُ اللّٰهِ فَجَلَسْنَا حَوْلَهُ كَاَنَّمَا عَلٰى رُءُوْسِنَا الطَّيْرُ ، وَ بِيَدِهٖ عُوْدٌ يَنْكُتُ بِهٖ فِي الْاَرْضِ فَرَفَعَ رَاْسَهُ فَقَالَ (( اسْتَعِيْذُوْا بِاللّٰهِ مِنْ عَذَابِ الْقَبْرِ )) مَرَّتَيْنِ اَوْ ثَلَاثًا ، ثُمَّ قَالَ : ((اِنَّ الْعَبْدَ الْمُؤْمِنَ اِذَا كَانَ فِيْ اِنْقِطَاعٍ مِنَ الدُّنْيَا وَ اِقْبَالٍ مِنَ الْاٰخِرَةِ نَزَلَ اِلَيْهِ مَلَائِكَةٌ مِنَ السَّمَاءِ بِيْضُ الْوُجُوْهِ ، كَاَنَّ وُجُوْهَهُمُ الشَّمْسُ ، مَعَهُمْ كَفَنٌ مِنْ اَكْفَانِ الْجَنَّةِ ، وَحَنُوْطٌ مِنْ حَنُوْطِ الْجَنَّةِ ، حَتّٰى يَجْلِسُوْا مِنْهُ مَدَّ الْبَصَرِ ، وَيَجِيْءُ مَلَكُ الْمَوْتِ عَلَيْهِ السَّلَامُ حَتّٰى يَجْلِسَ عِنْدَ رَاْسِهٖ فَيَقُوْلُ : اَيَّتُهَا النَّفْسُ الطَّيِّبَةُ : اُخْرُجِيْ اِلٰى مَغْفِرَةٍ مِنَ اللّٰهِ وَ رِضْوَانٍ قَالَ : فَتَخْرُجُ فَتَسِيْلُ كَمَا تَسِيْلُ الْقَطْرَةُ مِنْ فِي السِّقَاءِ ، فَيَاْخُذُهَا ، فَاِذَا اَخَذَهَا لَمْ يَدَعُوْهَا فِيْ يَدِهٖ طَرْفَةَ عَيْنٍ حَتّٰى يَاْخُذُوْهَا فَيَجْعَلُوْهَا فِيْ ذٰلِكَ الْكَفَنِ ، وَفِيْ ذٰلِكَ الْحَنُوْطِ ، وَيَخْرُجُ مِنْهُ كَاَطْيَبِ نَفْحَةِ مِسْكٍ وُجِدَتْ عَلٰى وَجْهِ الْاَرْضِ قَالَ : فَيَصْعَدُوْنَ بِهَا فَلَا يَمُرُّوْنَ عَلٰى مَلَاٍ مِنَ الْمَلَائِكَةِ اِلَّا قَالُوْا : مَا هٰذَا الرُّوْحُ الطَّيِّبُ ؟ فَيَقُوْلُوْنَ : فُلَانُ ابْنُ فُلَانٍ ، بِاَحْسَنِ اَسْمَائِهِ الَّتِيْ كَانَ يُسَمّٰى بِهَا فِي الدُّنْيَا ، حَتّٰى يَنْتَهُوْا بِهَا اِلَى السَّمَاءِ الدُّنْيَا ، فَيَسْتَفْتِحُوْنَ لَهُ فَيُفْتَحُ لَهُ ، فَيُشَيِّعُهُ مِنْ كُلِّ سَمَاءٍ مُقَرَّبُوْهَا اِلَى السَّمَاءِ الَّتِيْ تَلِيْهَا ، حَتّٰى يُنْتَهٰى بِهَا اِلَى السَّمَاءِ السَّابِعَةِ فَيَقُوْلُ اللّٰهُ عَزَّ وَجَلَّ : اُكْتُبُوْا كِتَابَ عَبْدِيْ فِيْ عِلِّيِّيْنَ وَاَعِيْدُوْهُ اِلَى الْاَرْضِ فِيْ جَسَدِهٖ)) رواه احمد

(حسن)

హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం: మేము దైవప్రవక్త (సల్లం) వెంట ఒక అన్సారీ వ్యక్తి అంత్యక్రియల్లో పాల్గొన్నాం. సమాధి దగ్గరికి వెళ్ళినప్పటికి సమాధి త్రవ్వడం ఇంకా పూర్తి కాలేదని తెలిసింది. దైవప్రవక్త (సల్లం) కూర్చున్నారు. మేము కూడా అక్కడే ఆయన చుట్టూ మా తలల మీద పక్షులు కూర్చొని ఉన్నాయా అన్నంత (నిశ్శబ్దంగా) కూర్చున్నాం. దైవప్రవక్త (సల్లం) చేతిలో ఒక బెత్తం ఉంది. దాంతో ఆయన నేలమీద

https://teluguislam.net


గీకుతూ (ఏదో ఆలోచించుకుంటూ) కూర్చున్నారు. కాసేపటికి తలపైకెత్తి "సమాధి శిక్షనుంచి దేవుని శరణు వేడుకోండి" అని రెండు లేక మూడు సార్లు అన్నారు. ఆ తర్వాత ఇలా చెప్పారు. విశ్వాసి ప్రపంచాన్ని వదలి పరలోకం వైపు వెళ్ళినప్పుడు అతని దగ్గరికి కొందరు దూతలు వస్తారు. వారి మొహాలు సూర్యునిలా తేజోవంతంగా ప్రకాశిస్తూ ఉంటాయి. వారి దగ్గర స్వర్గ వస్త్రాల్లోని ఒక వస్త్రం (కఫన్) మరియు స్వర్గ పరిమళాలలోని ఒక పరిమళం ఉంటుంది. ఆ దూతలు కనుచూపు మేరలో వచ్చి కూర్చుంటారు. తర్వాత "మృత్యుదూత (ఇజ్రాయిల్ (అలైహి) వచ్చి విశ్వాసి తలదగ్గర కూర్చుంటాడు. అతనితో ఓ పవిత్రాత్మా! (ఈ శరీరం నుంచి) బయటికి రా దేవుని మన్నింపు..., ఆయన ప్రసన్నత వైపు పద" అని అంటారు. ఆయన అలా అనగానే దేహం నుంచి ఆత్మ నీళ్ళతిత్తి నుంచి నీరు వచ్చినట్లు బయటికి వస్తుంది. మృత్యుదూత దాన్ని పట్టుకుంటాడు. ఆ ఆత్మ మృత్యు దూత చేతిలో ఒక్క క్షణమైనా ఉంటుందో లేదో మిగతా దూతలు దాన్ని తీసుకొని స్వర్గవస్త్రంలో చుట్టుకొని దానికి స్వర్గసుగంధం పూస్తారు. దాంతో ఆ ఆత్మ నుంచి భూమి మీద లభించే అన్నింటికంటే ఉత్తమమైన కస్తూరి నుంచి వచ్చే సువాసన కన్నా మంచి వాసన వస్తుంది. ఆ తర్వాత దూతలు ఆ సుగంధ భరిత ఆత్మను ఆకాశంవైపు తీసుకొని వెళ్తారు. దారిలో ఎక్కడెక్కడయితే దైవానికి సన్నిహితులైన దూతలు కలుసుకుంటారో వారు "ఈ పవిత్రాత్మ ఎవరిది?" అని అడుగుతారు. అందుకు సమాధానంగా దూతలు "ఇది ఫలానా అతని కుమారుడైన ఫలానా వాడిది. ఇతను ప్రపంచంలో ఫలానా మంచిపేరుతో గుర్తింపబడేవాడు?" అని చెబుతారు. దూతలు విశ్వాసి ఆత్మను వీడ్కోలు పలకటానికి తర్వాతి ఆకాశం వరకు సాగనంపి వస్తారు. ఆఖరికి దూతలు ఆ ఆత్మను తీసుకొని ఏడో ఆకాశం దాకా వెళ్తారు. అక్కడ అల్లాహ్ తరపున "నా ఈ దాసుని పేరు ఇల్లియ్యీన్‌లో రాయండి. ఆ తర్వాత అతన్ని భూమిమీదకు తీసుకెళ్ళి అతని శరీరంలోకి మరలించండి" అని ఆదేశం అవుతుంది. (అహ్మద్-హసన్)[1]

## 24వ అంశం:

విశ్వాసి ఆత్మను తీసుకెళ్లటం కోసం కారుణ్యదూతలు తమ వెంట తెల్లని పట్టు వస్త్రం (కఫన్) తీసుకొని వస్తారు.

## 25వ అంశం:

ఆత్మను తీసేముందు దూతలు విశ్వానికి దైవప్రసన్నత మరియు దైవకారుణ్యాల శుభవార్త వినిపిస్తారు.

## 26వ అంశం:

విశ్వాసి ఆత్మ నుంచి వచ్చే సువాసనను ఆఘ్రాణించగానే దైవదూతలకు సంతోషం కలుగుతుంది.

1) ముహియుద్దీన్ దీబ్‌గారి అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ నాల్గో సంపుటి 5221వ హదీసు.

https://teluguislam.net



## 27వ అంశం:

చనిపోయిన విశ్వాసుల ఆత్మలు ఇల్లియ్యీన్‌కు చేరుకున్న తర్వాత అక్కడ ముందునుంచి ఉన్న విశ్వాసుల ఆత్మలను కలిసి చాలా సంతోషిస్తాయి. వారు ఒకరి క్షేమం ఒకరు అడిగి తెలుసుకుంటారు.

عَنْ اَبِى هُرَيْرَةَ رَضِىَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِىِّ ﷺ قَالَ : (( اِنَّ الْمُؤْمِنَ اِذَا احْتَضَرَ اَتَتْهُ مَلاَئِكَةُ الرَّحْمَةِ بِحَرِيْرَةٍ بَيْضَاءَ فَيَقُوْلُوْنَ : اُخْرُجِى رَاضِيَةً مَرْضِيَّةً عَنْكِ اِلٰى رَوْحِ اللّٰهِ وَ رِيْحَانٍ وَ رَبٍّ غَيْرِ غَضْبَانَ فَتَخْرُجُ كَاَطْيَبِ رِيْحِ الْمِسْكِ حَتّٰى اَنَّهُمْ لِيُنَاوِلُهُ بَعْضُهُمْ بَعْضًا يَشُمُّوْنَهُ حَتّٰى يَاْتُوْا بِهٖ بَابَ السَّمَاءِ فَيَقُوْلُوْنَ : مَا اَطْيَبَ هٰذِهِ الرِّيْحُ الَّتِىْ جَاءَتْكُمْ مِنَ الْاَرْضِ فَكُلَّمَا اَتَوْا سَمَاءً قَالُوْا ذٰلِكَ حَتّٰى يَاْتُوْا بِهٖ اَرْوَاحَ الْمُؤْمِنِيْنَ قَالَ فَلَهُمْ اَفْرَحُ بِهٖ مِنْ اَحَدِكُمْ بِغَائِبِهٖ اِذَا قَدِمَ عَلَيْهِ قَالَ فَيَسْاَلُوْنَ مَا فَعَلَ فُلاَنٌ قَالَ ' فَيَقُوْلُوْنَ دَعُوْهُ حَتّٰى يَسْتَرِيْحَ فَاِنَّهُ كَانَ فِىْ غَمِّ الدُّنْيَا ' فَاِذَا قَالَ لَهُمْ : اَمَا اَتَاكُمْ فَاِنَّهُ قَدْ مَاتَ قَالَ : فَيَقُوْلُوْنَ ذُهِبَ بِهٖ اِلٰى اُمِّهِ الْهَاوِيَةِ قَالَ : وَاَمَّا الْكَافِرُ فَاِنَّ مَلاَئِكَةَ الْعَذَابِ تَاْتِيْهِ فَيَقُوْلُ اُخْرُجِى سَاخِطَةً مَسْخُوْطًا عَلَيْكِ اِلٰى عَذَابِ اللّٰهِ وَسَخَطِهٖ فَيَخْرُجُ كَاَنْتَنِ رِيْحِ جِيْفَةٍ فَيَنْطَلِقُوْنَ بِهٖ اِلٰى بَابِ الْاَرْضِ فَيَقُوْلُوْنَ : مَا اَنْتَنَ هٰذِهِ الرِّيْحُ كُلَّمَا اَتَوْ عَلَى الْاَرْضِ قَالُوْا ذٰلِكَ حَتّٰى يَاْتُوْا بِهٖ اَرْوَاحَ الْكُفَّارِ )) رَوَاهُ اَحْمَدُ وَالْحَاكِمُ وَابْنُ حِبَّانَ .(١) (صحيح)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: విశ్వాసికి మరణం సమీపించినప్పుడు కారుణ్యదూతలు తెల్లటి పట్టు వస్త్రం (కఫన్) తీసుకొని వచ్చి అతనితో "(ఓ ఆత్మా!) దైవకారుణ్యం, స్వర్గపరిమళం మరియు నీ పట్ల ప్రసన్నుడు కాబోయే ప్రభువు వైపు పద. ఈ స్థితిలో ఈ దేహం నుంచి నీవు నీ ప్రభువు పట్ల ప్రసన్నుడవయ్యావు. నీ ప్రభువు నీ పట్ల ప్రసన్నుడయ్యాడు" అని చెబుతారు. విశ్వాసి ఆత్మ శరీరం నుంచి వీడినప్పుడు అందులోనుంచి కస్తూరిలాంటి సువాసన వస్తుంది. దూతలు దాన్ని ఒకరిచేతుల్లో నుంచి ఒకరు తీసుకొని పరిమళం ఆఘ్రాణిస్తారు. ఆకాశ ద్వారం దగ్గరికి చేరుకున్నప్పుడు అక్కడి దూతలు "ఆహా ఎంతమంచి పరిమళం! భూమి వైపు నుంచి వస్తున్నది" అని చెప్పుకుంటారు. దూతలు మరో ఆకాశానికి చేరుకోగానే అక్కడి దూతలు కూడా అలాగే చెప్పుకుంటారు. చివరికి (తీసుకెళ్ళే దూతలు) ఆ ఆత్మను విశ్వాసుల ఆత్మలు ఉండేచోట (ఇల్లియ్యీన్)కు చేరుస్తారు. ఆ ఆత్మ చేరుకున్నప్పుడు

https://teluguislam.net



మొదటి నుంచి అక్కడ ఉన్న ఆత్మలకు మీలో ఎవరైనా తన సోదరుణ్ణి కలుసుకున్నప్పుడు ఎంత ఆనందం కలుగుతుందో అంత ఆనందం కలుగుతుంది. కొన్ని ఆత్మలు (కొత్తగా వచ్చే దూతల్ని) "ఫలానా అతను ఎలా ఉన్నాడు?" అని అడుగుతాయి. తర్వాత వారిలో కొందరు "దాన్ని కాస్త ప్రశాంతంగా వదలిపెట్టండి అది ప్రపంచంలో బాధలు, కష్టాలు అనుభవించి వచ్చింది" అని అంటారు. కాసేపు సేద తీరిన తర్వాత ఆ ఆత్మ "ఫలానా ఆత్మ మీ దగ్గరికి రాలేదా? ఆ మనిషి చచ్చిపోయాడు కదా!" అని (ఆశ్చర్యపోతూ) అడుగుతుంది. దానికి మిగతా ఆత్మలు (నిట్టూర్పులు విడుస్తూ) "మరయితే అతను తన తల్లి హామియా (నరకం)లోకి పంపబడి ఉంటాడు" అని అంటారు.

అవిశ్వాసి దగ్గరికి యాతనదూతలు వచ్చి "ఓ దుఃఖాత్మా! ఓ దైవాగ్రహ పాత్రురాలైన ఆత్మా! అల్లాహ్ ఆగ్రహం, ఆయన అప్రసన్నత వైపుకు పద" అని పిలుస్తారు. అవిశ్వాసి ఆత్మ శరీరం నుంచి బయటికి వచ్చినప్పుడు (కుళ్ళిపోయిన) మృతదేహం లాగా కంపుకొడుతుంది. దూతలు దాన్ని తీసుకొని భూమి ద్వారం దగ్గరికి వెళ్తారు. (భూమి ద్వారపాలకులు అయిన) దూతలు "ఎంత భయంకరంగా ఉంది ఈ కంపు" అని అనుకుంటారు. దూతలు దాన్ని తీసుకొని రెండో భూమి ద్వారం దగ్గరికి వెళ్ళినప్పుడు అక్కడ దూతలు కూడా దాన్ని అలాగే అంటారు. ఆఖరికి యాతనా దూతలు దాన్ని అవిశ్వాసుల ఆత్మలు ఉండే నిర్ణీత చోటు (సిజ్జీన్)కు తీసుకువెళ్తాయి.

(హాకిమ్ ఇబ్నెహిబ్బాన్ -సహీహ్)★

గమనిక: మరణానంతరం విశ్వాసుల ఆత్మలు ప్రభుత్వ అతిథి గృహానికి తీసుకెళ్ళ బడతాయి. అది సప్తాకాశాలపైన ఉంది. దాని పేరు ఇల్లియీన్. దీనికి భిన్నంగా అవిశ్వాసుల ఆత్మలు మరణానంతరం ప్రభుత్వ కారాగారానికి తీసుకెళ్ళబడతాయి. అది ఏడు భూముల క్రింద ఉంది. దానిపేరు సిజ్జీన్. వాస్తవం అల్లాహ్‌కే బాగా తెలుసు.

## 28వ అంశం:

విశ్వాసి ఆత్మ శరీరం నుంచి బయటికి వచ్చేదాకా దూతలు దానికి ఎడతెగకుండా శుభవార్తలు వినిపిస్తూనే ఉంటారు. ఆఖరికి అలాగే విశ్వాసి ఆత్మ బయటికి వచ్చేస్తుంది.

## 29వ అంశం :

ఆత్మను మహోన్నత (దైవ) సింహాసనం వైపు తీసుకెళ్తున్నప్పుడు ప్రతి ఆకాశంలోని భద్రతాదూతలు ఎంతో గౌరవంగా మర్యాదపూర్వకంగా విశ్వాసి ఆత్మను స్వాగతిస్తారు.

★ హాకిమ్ కితాబుల్ జనాయెజ్ బాబు హాలి ఖబ్‌జి రూహిల్ మూమిని వ ఖబ్‌జి రూహిల్ కాఫిరి (1/1342)

https://teluguislam.net



عَنْ اَبِیْ هُرَیْرَةَ رَضِیَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِیِّ ﷺ قَالَ (( اَلْمَیِّتُ تَحْضُرُهُ الْمَلاَئِکَةُ فَإِذَا کَانَ الرَّجُلُ صَالِحًا ، قَالُوْا : اُخْرُجِیْ اَیَّتُهَا النَّفْسُ الطَّیِّبَةُ ! کَانَتْ فِی الْجَسَدِ الطَّیِّبِ اُخْرُجِیْ حَمِیْدَةً وَاَبْشِرِیْ بِرَوْحٍ وَ رَیْحَانٍ وَ رَبٍّ غَیْرِ غَضْبَانَ ، فَلاَ یَزَالُ یُقَالُ لَهَا ، حَتّٰی تَخْرُجَ ، ثُمَّ یُعْرَجُ بِهَا اِلَی السَّمَآءِ فَیُفْتَحُ لَهَا فَیُقَالُ : مَنْ هٰذَا ؟ فَیَقُوْلُوْنَ فُلاَنٌ ، فَیُقَالُ : مَرْحَبًا بِالنَّفْسِ الطَّیِّبَةِ کَانَتْ فِی الْجَسَدِ الطَّیِّبِ اُدْخُلِیْ حَمِیْدَةً وَ اَبْشِرِیْ بِرَوْحٍ وَ رَیْحَانٍ وَرَبٍّ غَیْرِ غَضْبَانَ فَلاَ یَزَالُ یُقَالُ لَهَا ذٰلِکَ حَتّٰی یُنْتَهٰی بِهَا اِلَی السَّمَآءِ الَّتِیْ فِیْهَا اللّٰهُ عَزَّوَجَلَّ وَ اِذَا کَانَ الرَّجُلُ السُّوْءُ قَالَ : اُخْرُجِیْ اَیَّتُهَا النَّفْسُ الْخَبِیْثَةُ ! کَانَتْ فِی الْجَسَدِ الْخَبِیْثِ اُخْرُجِیْ ذَمِیْمَةً وَ اَبْشِرِیْ بِحَمِیْمٍ وَ غَسَّاقٍ وَآخَرَ مِنْ شَکْلِهٖ اَزْوَاجٌ فَلاَ یَزَالُ یُقَالُ لَهَا ذٰلِکَ حَتّٰی تَخْرُجَ ثُمَّ یُعْرَجُ اِلَی السَّمَآءِ فَلاَ یُفْتَحُ لَهَا فَیُقَالُ : مَنْ هٰذَا ؟ فَیُقَالُ فُلاَنٌ ، فَیُقَالُ : لاَ مَرْحَبًا بِالنَّفْسِ الْخَبِیْثَةِ کَانَتْ فِی الْجَسَدِ الْخَبِیْثِ اِرْجِعِیْ ذَمِیْمَةً فَاِنَّهَا لاَ تُفْتَحُ لَکِ اَبْوَابُ السَّمَآءِ فَیُرْسَلُ بِهَا مِنَ السَّمَآءِ ثُمَّ تَصِیْرُ اِلَی الْقَبْرِ )) رَوَاهُ ابْنُ مَاجَة (صحیح)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మనిషి మరణ సమయంలో అతని ఆత్మను బయటికి తీయటానికి దైవదూతలు అతని దగ్గరికి వెళ్ళినపుడు అతని ఆత్మ గనక మంచిది, సత్కార్యాలు చేసినది అయితే వారు దానితో ఇలా అంటారు: "ఓ పవిత్రాత్మా! నీవు పరిశుద్ధమైన శరీరంలో ఉండేదానివి. ఇప్పుడు నీవు శరీరం నుంచి బయటికి రా. నీవు పొగడదగినదానివి. నీకోసం స్వర్గ అనుగ్రహాలు ఉన్నాయి. దేవుడు నీపట్ల సంతోషంగా ఉన్నాడు. దైవకారుణ్యం లభిస్తున్నందుకు సంతోషించు". ఆత్మ శరీరం నుంచి బయటికి వచ్చేవరకు దూతలు మరణించేవారితో మాటిమాటికీ ఇలాగే అంటుంటారు. ఆత్మ శరీరం నుంచి బయటికి రాగానే దూతలు దాన్ని తీసుకొని ఆకాశానికి ఏగుతారు. వారికోసం ఆకాశద్వారాలు తెరువబడతాయి. "ఎవరతను?" అని అడగబడుతుంది. దైవదూతలు 'ఫలానా అతను' అని చెబుతారు. ఆ మాట వినగానే ఈ పవిత్రాత్మకు సుస్వాగతం. (ప్రపంచంలో) ఇది పరిశుద్ధమైన శరీరంలో ఉండేది. (ఓ పవిత్రాత్మా! ఆకాశ ద్వారంలోకి) సంతోషంగా ప్రవేశించు. నీకు దైవకారుణ్య శుభవార్త. స్వర్గ అనుగ్రహాలు లభించబోతున్నందుకు సంతోషించు. ప్రసన్నుడైన ప్రభువును కలుసుకోబోతున్నందుకు అభినందనలు" అని అనబడుతుంది. ప్రతి ఆకాశపు ద్వారం దగ్గరా దానికి మాటికి మాటికి ఇలాంటి శుభవార్తలే వినపడ్తుంటాయి. ఆఖరికి అది దైవ సింహాసనము దగ్గరికి చేరుకుంటుంది.

మరణించేవాడు గనక చెడ్డవాడు అయితే దైవదూతలు అతనితో "ఓ నీచాత్మా! (ఈ శరీరం నుంచి) బయటికి రా. నీవు అశుద్ధమైన శరీరంలో ఉండేదానివి. చాలా అవమానకరం! నీకు సలసల కాగే నీళ్ళు,చీము మరియు ఇతర శిక్షల శుభవార్త! ఆత్మ

https://teluguislam.net



బయటికి వచ్చేదాకా దైవదూతలు మాటిమాటికి అలాగే అంటుంటారు. తర్వాత దాన్ని తీసుకొని ఆకాశం వైపు వెళ్తారు. దానికోసం ఆకాశద్వారం ముందు నుంచి తెరువబడి ఉండదు. ఆకాశదూతలు "ఎవరతను?" అని అడుగుతారు. 'ఫలనా అతను' అని సమాధానం చెప్పబడుతుంది. దానికి ఆకాశ దూతలు అశుద్ధమైన శరీరంలో ఉండిన ఈ నీచాత్మకు ఇక్కడ ఎలాంటి స్వాగతాలు లేవు. దాన్ని అవమానించి తిప్పి పంపండి' అని అంటారు. ఇలాంటి నీచాత్మ కోసం ఆకాశద్వారాలు తెరువబడవు. అందుకని దూతలు దాన్ని ఆకాశం నుంచి క్రిందికి విసిరేస్తారు. అది సమాధిలోకి తిరిగి వచ్చేస్తుంది.

(ఇబ్నెమాజా- సహీహ్)[1]

## 30వ అంశం:

విశ్వాసి ఆత్మ ఆకాశానికి చేరుకోకముందే ఆకాశపు దూతలు దానికోసం కారుణ్య ప్రార్థనలు చేస్తుంటారు.

عَنْ اَبِیْ هُرَیْرَةَ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ اِذَا خَرَجَتْ رُوْحُ الْمُؤْمِنِ تَلَقَّاهَا مَلَكَانِ يُصْعِدَانِهَا قَالَ حَمَّادٌ:
فَذَكَرَ مِنْ طِيْبِ رِيْحِهَا وَ ذَكَرَ الْمِسْکَ، قَالَ : وَيَقُوْلُ اَهْلُ السَّمَاءِ : رُوْحٌ طَيِّبَةٌ جَاءَتْ مِنْ قِبَلِ
الْاَرْضِ صَلَّى اللّٰهُ عَلَيْکِ وَعَلٰى جَسَدٍ كُنْتِ تَعْمُرِيْنَهٗ فَيُنْطَلَقُ بِهٖ اِلٰى رَبِّهٖ عَزَّوَجَلَّ ثُمَّ يَقُوْلُ : اِنْطَلِقُوْا بِهٖ
اِلٰى آخِرِ الْاَجَلِ، قَالَ : وَاِنَّ الْكَافِرَ اِذَا خَرَجَتْ رُوْحُهٗ قَالَ حَمَّادٌ وَذَكَرَ مِنْ نَتْنِهَا وَذَكَرَ لَعْنًا وَيَقُوْلُ
اَهْلُ السَّمَآءِ : رُوْحٌ خَبِيْثَةٌ جَاءَتْ مِنْ قِبَلِ الْاَرْضِ قَالَ : فَيُقَالُ : اِنْطَلِقُوْا بِهٖ اِلٰى آخِرِ الْاَجَلِ قَالَ اَبُوْ
هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ فَرَدَّ رَسُوْلُ اللّٰهِ رَيْطَةً كَانَتْ عَلَيْهِ عَلٰى اَنْفِهٖ هٰكَذَا. رَوَاهُ مُسْلِمٌ

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: విశ్వాసి ఆత్మ బయటికి రాగానే ఇద్దరు దూతలు దాన్ని తీసుకొని ఆకాశంవైపు వెళ్తారు.

హదీసు ఉల్లేఖకుల్లో ఒకరైన హమ్మాద్ ఇలా అంటున్నారు: ఈ సందర్భంగా అబూహురైరా (రజి) ఆత్మ నుంచి సువాసన మరియు కస్తూరి గురించి ప్రస్తావించారు. ఆ తర్వాత ఇలా చెప్పారు:

ఆ సువాసన తగలగానే ఆకాశదూతలు "భూలోకం నుంచి ఏదో పవిత్రాత్మ వస్తోంది. అల్లాహ్ నిన్ను కరుణించుగాక నీవు ఉండిన ఆ శరీరాన్ని కూడా కరుణించు గాక" అని ప్రార్థిస్తారు. తర్వాత దూతలు ఆ ఆత్మను తమ ప్రభువు దగ్గరికి తీసుకువెళ్తారు. అల్లాహ్ వారిని "ప్రళయం సంభవించేవరకూ దీనికి (దీని నిర్ణీత స్థానం అనగా ఇల్లియ్యీన్‌లో) ఉంచండి" అని ఆదేశిస్తాడు.

---

1) అబ్వాబుజ్జుహద్. బాబు జిక్రిల్ మౌతి వల్ ఇస్తీదాది లహూ (2/3437)

https://teluguislam.net



హదీసు ఉల్లేఖకులు అవిశ్వాసి ఆత్మ బయటికి రావటం గురించి చెబుతూ అబూహురైరా (రజి) ఈ సందర్భంగా ఆత్మ నుంచి వచ్చే దుర్వాసన మరియు (దైవదూతల) శాపనార్థాల గురించి ప్రస్తావించారని చెప్పారు.

అప్పుడు ఆకాశదూతలు "భూలోకం నుంచి ఏదో అపవిత్రాత్మ వస్తున్నట్లుంది" అని అనుకుంటారు. తర్వాత అల్లాహ్ తరఫునుంచి ప్రళయం సంభవించేవరకూ దీన్ని (దీని నిర్ణీతస్థానం అనగా సిజ్జీన్‌కు) తీసుకెళ్ళండి" అని ఆదేశం అవుతుంది.

అబూహురైరా (రజి) ఇలా అంటున్నారు: దైవప్రవక్త (సల్లం) అవిశ్వాసి ఆత్మ నుంచి దుర్వాసన వెలువడటం గురించి చెప్పినప్పుడు (అసహ్యం కొద్దీ) తన దుప్పటితో ఇలా ముక్కు మూసుకున్నారు. (ఎలా మూసుకున్నారో అబూహురైరా చూపించారు).

(ముస్లిం)★



★ కితాబుల్ జన్నహ్ బాబు అర్జిల్ మఖ్అది అలల్ మయ్యితి వ అజాబిల్ ఖబ్రి